కథ

# రాంధులారీ

బోలారాంకు ఈ మధ్యనే పెళ్ళైంది. భార్య గీతా బాయి పదహారేళ్ళ వయసులో అప్పుడే వికసిస్తున్న కుసుమంలా వుంటుంది. పసుపురంగు చుక్కలు, ఆకుపచ్చని బార్డరు వున్న ఎరుపురంగు చీరె కట్టి, కాళ్ళకున్న పట్టీలు, పాంజేబులు ఘల్లు ఘల్లున మోగుతుండగా, కొంగు అందమంతా తెలిసేట్టు వెనుక నుండి ముందుకు వేసిన పైట,అందులోనే కొంతభాగం వెనుక నుండి తలమీదుగా ముఖంమీదకి జారుతున్న ముసుగులో నుండి చేపపిల్లల్లా చురుగ్గా కదిలే సోగ కళ్ళతో మొగుడి వైపు వాలు చూపులు విసురుతూ, సిగ్గుల మొగ్గలా ఇంట్లో అటూ ఇటూ తిరిగే గీతా బాయిని చూస్తుంటే బోలారాంకు ఇల్లుదాటి బయటకు కదలాలనిపించడంలేదు.

నిజానికి బోలారం పగటిపూట బయటకు వెళ్ళి చేసే పనిఏమీలేదు. అతని ఉద్యోగం వేళలు సాయంకాలం అయిదుగంటల నుండి రాత్రి పదకొండు గంటలవరకు. ఇంటికి చేరేసరికి పన్నెండు కొడుతుంది. పెళ్ళికాక ముందు ఉదయం ఫలహారం 'దాల్‌రోటీ' తినగానే ఊరి మీద పడేవాడు. మళ్ళీ మధ్యాహ్నానికే ఇల్లు చేరడం.

పెళ్ళిచేసుకుని, భార్యను కాపురానికి తెచ్చుకున్నాక తల్లి ఏదైనా పనిచెప్పి బయటకు వెళ్ళిరమ్మంటే విసుక్కుంటున్నాడు.

అలాంటప్పుడు కిసుక్కున నవ్వుతుంది గీతా బాయి. సన్నగా, పొడవుగా వుంటే బోలారాం విశాలమైన కళ్ళు, కోటేరులాంటి ముక్కు అతడిని అందగాడిగా నిలబెడతాయి. పెళ్ళిలో మెరిసే తలపాగా, జరీపూల కోటులో రాజకుమారుడిలా కనబడిన బోలారాం ఇప్పుడు జీన్సు ప్యాంటు, 'టీ' షర్టులో సినిమా హీరోలా కనబడు తున్నాడు గీతాబాయికి.

ఆ పిల్లకు ఊహ తెలిసిన నాటినుండీ ఎవరైనా పెళ్ళి గురించి మాట్లాడితే అద్దాలు కుట్టిన గాగ్రా చోళీలు, బంగారు రంగు జరీ పూలతో నిండిన ఎఱ్ఱని మేలి ముసుగు గుర్తొచ్చేవి కాదు. గుఱ్ఱంమీద స్వారీచేస్తూ రాజ కుమారుడిలా బారాత్‌కు తరలివచ్చే పెళ్ళికొడుకు కళ్ళలో మెదిలేవాడు.

గీతాబాయికి పదేళ్ళ వయసులో ఆమె తల్లీ తండ్రీ పొట్ట చేతబట్టుకుని రాజస్తాన్‌లో జయపూర్ దగ్గర్లో వున్న ఒక పల్లెటూరు నుండి హైద్రాబాద్‌కు వచ్చేశారు. దుస్తుల మీద అద్దాలు కుట్టడం, జరీ పని చేయడం, రంగులు అద్దడం ఆ కుటుంబానికి వారసత్వంగా వచ్చిన విద్య.

ఆరో తరగతిలో స్కూలు చదువు మానేసినా తల్లి దండ్రులవద్ద నేర్చుకున్న చేతి పనులలో అందెవేసిన చేయి గీతాబాయిది.

బోలారాం కుటుంబం కూడా రాజస్థాన్ నుండి హైద్రాబాదు వచ్చి స్థిరపడినదే. బోలారాం పదవతరగతి చదువుతుండగా తండ్రి చనిపోయాడు. కుటుంబ బాధ్యత అతనిమీద పడింది. అంతవరకు ఇంట్లో వాళ్ళకు చెప్పకుండా మ్యాటనీలకు వెళ్ళి హిందీ సినిమాలు చూడడం, ఆ సినిమాలలో హీరోలను అనుకరిస్తూ స్టెప్పులు వేసి డ్యాన్ చేసి స్నేహితులు చప్పట్లు కొడితే మురిసిపోవడంతో ఖుషీగా గడిచిపోయింది అతని జీవితం.

అతనికి వున్న ఒక్క అక్కా పెళ్ళయి వరంగల్లులో వుంది. తల్లికీ తనకూ కడుపు నిండాలంటే ఏదో పని చేసి సంపాదించక తప్పదని అర్థమైన బోలారాం చదువు మానేసి ఉద్యోగం కోసం తిరగడం మొదలుపెట్టాడు. తండ్రి పోయాక తల్లి జబ్బు పడింది. ఇంట్లో చూసుకునే ఆడదిక్కు లేదు. పెళ్ళిచేసుకోమని తల్లి పోరు పెట్టడంతో తల్లినీ భార్యనూ పోషించగలందుకు దొరికిన ఉద్యోగంలో అయిష్టంగానే చేరిపోయాడు. గీతాబాయిని చూశాక ఎలాంటి ఉద్యోగమైనా ఫరవాలేదనిపించింది.

అంతలోనే గీతాబాయితో అతని పెళ్ళికుదిరింది. కాబోయే అత్తగారు మాటల సందర్భంలో తన తల్లితో

**డా॥ తంగిరాల మీరాసుబ్రహ్మణ్యం**

''మా గీతాబాయికి దుల్హారాజా బారాత్‌కి గుఱ్ఱంమీద స్వారి చేస్తూ రావాలని చిన్నప్పటినుండి కోరిక'' అని చెప్పడం విన్నాడు బోలారాం.

కాబోయే భార్య కోరిక

తీర్చని మగజన్మ ఎందుకు? అనుకుని, తన పరపతి నుపయోగించి, పెద్దగా ఖర్చుపెట్ట కుండానే పెళ్ళినాడు గుఱ్ఱంమీద స్వారి చేస్తూ బారాత్‌కి తరలివచ్చి గీతాబాయి కలను నిజం చేశాడు.

ముఖాన్ని కప్పివేస్తూ తలచుట్టూ పూలదండలు వేలాడుతుండగా, ఠీవిగా గుఱ్ఱం దిగుతున్న బోలారాంను మేలి ముసుగులో నుండి తొంగి తొంగి చూసిన గీతా బాయి కళ్ళలో మెరుపులు తళుక్కుమన్నాయి. బుగ్గలో సిగ్గులు తొంగి చూశాయి. తన కలలను నిజం చేసిన రాజకుమారుడి రూపాన్ని కళ్ళనిండా నింపుకుంటూ మొలకనవ్వులు చిందించింది.

మొదటిరాత్రి మేలి ముసుగు తొలగించి భార్య ముద్దుల మోము చసిన బోలారాంకు మబ్బు తెరచాటు నుండి బయటపడిన చందమామ గుర్తొచ్చింది. ఆ పిల్లను సంతోషపెట్టడానికి ఏమైనా చేయడానికి సిద్ధమై పోయింది అతని మనసు.

మొగుడి కౌగిలిఓ కరిగిపోతూ ''నాకొకసారి రాజస్థాన్ వెళ్ళి మా ఊరు చూసిరావాలని వుంది'' అంటూ గారంగా అడిగింది. గుఱ్ఱంమీద స్వారీచేస్తూ బారాత్‌కి వచ్చిన, తన ముచ్చట తీర్చిన మగనికి తన ఈ కోరిక తీర్చడం కష్టం కాదన్న నమ్మకంతోనే అడిగింది.

బోలారాం భార్యకోరిక విని ముందు కలవరపడ్డాడు. అంతలోనే అతని ముఖంలోకి వెలుగు వచ్చింది. ''నీకు రాజస్థాన్‌లో పల్లెటూరు చూడాలని వుంది. అంతే కదా... త్వరలోనే చూపిస్తాను'' అన్నాడు ఆమె గాజుల చేతులను తన మెడచుట్టూ వేసుకుంటూ.

గీతాబాయి తన కుడిచేయి పిడికిలి విప్పి అందులో వున్న రుమాలును భర్తకు చూపింది. 'బోలారాం' అన్న పేరును జరీ దారంతో అందమైన ఆకృతిలో దానిమీద కుట్టింది ఆమె. పెళ్ళి కుదిరిన నాటినుండి తన ఆలోచనల లోనే గడుపుతూ, తన కోసం ఇంత చక్కని కానుకను తయారుచేసిన ఇచ్చిన భార్యను ప్రేమగా దగ్గరకు తీసు కున్నాడు బోలారాం.

ఒక నెల గడిచింది. ఒక సాయంకాలం తన గిరజాల జుత్తును ముఖంమీద వంకీలుగా పడేట్టు దువ్వుకుని, గడ్డం, మీసంలేని ముఖానికి కాస్త పౌడరు అద్దుకుని, లేత నీలిరంగు జీన్స్‌ప్యాటు, ముదురు నీలిరంగు చార లున్న తెలుపు 'టీ' షర్టు తొడిగి బోలారాం డ్యూటీకి బయల్దేరుతుంటే ఒకింత గర్వంతో అతన్ని చూస్తూ నిలబడింది గీతాబాయి.

పెళ్ళికోసం వచ్చిన అతని అక్క ఇంకా ఊరు వెళ్ళ లేదు.''అక్కా! ఇద్దరూ ఏడుగంటలకల్లా 'రేలారే' దగ్గరకు వచ్చేయండి. నేనెక్కడో లోపల పనిలో వుంటాను. మీకోసం తెచ్చిన ఎంట్రీపాస్‌లు చూపించి లోపలికి రండి. అక్కడ అన్నీ చూసి, భోజనం చేసి ఇంటికి వచ్చేయండి'' అని అక్కతో చెప్పి, గీతాబాయికి కళ్ళతోనే వీడ్కోలు పలికి బయల్దేరాడు బోలారాం.

అతను చెప్పినట్టే ఏడుగంటలకల్లా 'రేలారే' దగ్గరికి చేరారు. రాజస్థాన్‌లో కోట ప్రాకారంలా వున్నది. ఆ భవనం ముందు భాగం. లోపలికి అడుగుపెడుతుండ గానే స్వాగతం పలుకుతున్నట్టు గుమ్మానికి అటూ ఇటూ నిజం మనుషులేమో అని భ్రమపెట్టే బొమ్మలు సంప్ర దాయ రాజస్థానీ దుస్తులలో, అలంకరణలో వుండి డోలు, సన్నాయి వాయిస్తున్నట్టుగా వున్నాయి.

ఆడవాళ్ళిద్దరూ ప్రవేశానికి అనుమతి పత్రాలు చూపగానే లోపలికి దారి చూపారు రాజ సైనికుల దుస్తు లలో వున్న పనివార. పెద్దవారికి టికెట్టు ఖరీదు నాలుగు వందలనీ, పిల్లలకు రెండువందలనీ అక్కడ రాసి వుండ టం చూసింది గీతాబాయి.

ఆ అంకెలు చూడగానే ఇద్దరూ గుండెలమీద చేతులు వేసుకున్నారు. లోపలికి నడిచి ఎడమవైపు తిరగగానే ఘణిల్ ఘణిల్‌మని మెడల గంట మోగించు కుంటూ వయ్యారంగా ఎదురొచ్చింది పెద్ద ఒంటె. పైన కూర్చున్న

పిల్లలిద్దరూ కిలకిల నవ్వుతున్నారు. ఒంటెను నడుపుతున్న వ్యక్తి గీతాబాయి, మణిబాయిలను చూడగానే గౌరవంగా పక్కకు తొలగి దారి ఇచ్చాడు.

'హో', 'హూ' అంటూ విచిత్రమైన శబ్దాలు వస్తున్న గుహలో కూర్చున్న మాంత్రికుడిని దాటుకుని వెడితే దూకే జలపాతాలు, చిన్న సరసులో అల్లనల్లన తిరుగుతున్న పడవలు కనిపించాయి. ఏదో కొత్త లోకంలో వున్నట్టు వుంది వాళ్ళిద్దరికి.

మరికాస్త ముందుకు నడిచాక దారికి రెండువైపులా చిమ్నీలలో దీపాలు వెలుగుతున్న లాంతర్లు స్తంభాలకు వేలాడదీసి వున్నాయి. అక్కడక్కడ నిలబడిన గుఱ్ఱపు బగ్గీలు, విశ్రాంతిగా కూర్చోడానికి వాల్చిన నులక మంచాలు కనిపించాయి. ఒక చెట్టుకింద కూర్చున్న చిలక జ్యోతిష్యుడు అందరినీ రమ్మని పిలుస్తున్నాడు. ఇంకొకవైపు ఇంద్రజాల ప్రదర్శన జరుగుతోంది.

గీతాబాయి మనసు ఆనందంతో నిండిపోయింది. బాల్యంలో తాను గడిపిన పరిసరాలను, దృశ్యాలను మరొకసారి మనసారా అనుభూతి చెందుతోంది. తొందరలోనే రాజస్థాన్‌లోని తన ఊరిని చూపిస్తానని భోలారాం చెప్పిన మాట గుర్తొచ్చింది ఆమెకు. అతని కోసం చుట్టూ చూసింది.

''మీ తమ్ముడు ఇక్కడ ఏం పని చేస్తాడు?'' అని వదిన గారిని అడిగింది. ''నాకూ తెలియదు. ఇంత ఖరీదైన ఎంట్రీపాస్‌లు మనకిచ్చారంటే వాడు ఏదో పెద్ద పనిలో వుండి వుంటాడు. ఇంతవరకు మమ్మల్ని ఎవర్నీ ఇక్కడకు తీసుకురాలేదు'' అన్నది మణిబాయి.

గుఱ్ఱం బగ్గీలను, లాంతర్లను దాటి ముందుకు నడిచారు. అక్కడ ఒకచోట నాట్య ప్రదర్శన జరగనున్నదని మైకులో చెప్తున్నారు. ప్రదర్శన మొదలు కావడానికి ఇంకా సమయముందని తెలుసుకుని భోజనాలశాలవైపు నడిచారు వాళ్ళు.

## బాధ్యత!

సమాజం
చెడిపోయిందా!
నువ్వు/నేను/వాడు
మనమేకదా సమాజం?

జి. శైలూషి

ఆ భవనం ముందు ఒకతను రాజస్థానీ దుస్తులు ధరించి, చెట్టు కింద కూర్చుని డోలు వాయిస్తున్నాడు. అక్కడ చేరిన వారిలో కొందరు మగవారు ఉత్సాహం పట్టలేక వాద్యానికనుగుణంగా భుజాలు కదిలిస్తూ అడుగులు వేస్తున్నారు. ఒక చిన్నపాప చప్పట్లు చరుస్తూ గుండ్రంగా తిరుగుతున్నది.

అచ్చమైన రాజస్థానీ బాందినీ చీరెలు కట్టి, మేలి ముసుగులు ధరించి వస్తున్న ఈ ఇద్దరు ఆడవాళ్ళను చూడగానే డోలు వాయిస్తున్న అనికి ఉత్సాహం పుట్టి ''ఓ రాజస్థానీ వాలియో'' అంటూ పాట అందుకున్నాడు. గీతాబాయి, మణిబాయి సిగ్గుపడి భోజనశాలలోనికి దూరారు.

అక్కడ అందర్నీ వరుసలో కింద చాపలమీద కూర్చోబెట్టి వారి ముందు చిన్న బల్లలు పెట్టి వాటిపైన కంచాలు పెట్టి వడ్డిస్తున్నారు. 'దాల్‌బాటీ', 'చూర్మాలడ్డూ', 'బాజ్రా రోటీ', 'మిస్సీ రోటీ', 'మాల్‌పోవా', 'ఖడీ', 'రైతా' అన్నీ కంచంనిండా వడ్డించారు. తమకెంతో ఇష్టమైన తీయని 'మాల్‌పోవా' మరికాస్త వేయించుకుని తిన్నారు ఇద్దరూ. నాట్యప్రదర్శన మొదలైపోతుందన్న తొందరలో గబగబా భోజనం ముగించి, సుపారీ వేసుకుని బయటపడ్డారు.

'షోలే' సినిమాలో దొంగల నాయకుడు గబ్బర్‌సింగు ధర్మేంద్రను కట్టి బంధించి, హేమమాలినిని బెదిరించి నాట్యం చేయించే దృశ్యం ప్రదర్శిస్తున్నారు. తుపాకీలు ధరించిన అనుచరులు చుట్టూ ఎత్తైన గుట్టలమీద నిలబడి వున్నారు.

నాట్యం చేసే అమ్మాయి సాధారణ స్త్రీలకన్నా బాగా పొడుగ్గా వుంది. సన్నగా నాజూకుగా కనబడుతున్నది. విశాలమైన కళ్ళు, కోటేరులాంటి ముక్కు, ముఖంమీదకు పడుతున్న వంకీల జుత్తు, నాజూకుగా అడుగులు వేస్తూ, సుకుమారంగా చేతులు తిప్పుతూ, లయబద్ధంగా నడుమును కదలిస్తూ నృత్యం చేస్తున్నదా అమ్మాయి. ధర్మేంద్ర, గబ్బర్‌సింగు సంభాషణలకు ప్రేక్షకులు ఉత్సాహంగా స్పందించారు.

ఆ అమ్మాయి ముఖంవేపే చూస్తున్న గీతాబాయికి ఆమె ముఖం పరిచితంగా అనిపించింది. అంతలో ఆ అమ్మాయి హడావుడిగా లోపలికి వెళ్ళిపోతుండగా ఆమె నడుమునుండి జారిపడిపోయిందొక రుమాలు. ఆమె అది గమనించకుండా లోపలికి వెళ్ళిపోయింది.

గీతా బాయి వంగి ఆ రుమాలు తీసింది. అందించడానికి లోపలికి వెళ్ళనిస్తారా అనుకుంటూ యాధాలాపంగా రుమాలువైపు చూసింది. అది 33

దెన్ గుడ్ బై''

''సంధ్యా. ప్లీజ్ ఆగు. కార్తీక్ మాటలు వినిపించుకో కుండా అడుగుబైట పెట్టింది సంధ్య.

❖ ❖ ❖

''నువ్వు రెండోసారి ఫూల్‌గా ప్రవర్తించావు సంధ్యా...'' అంటున్న తండ్రివైపు ఆశ్చర్యంగా చూసింది సంధ్య.

''అవునమ్మా. లేకపోతే ఏమిటి? తాగేవాళ్ళ భార్య లంతా వాళ్ళను విడిచిపెడుతున్నారా?...''

''అందరి విషయం నాకు అనవసరం నాన్నా''

''అదే వద్దనేది. అప్పుడు అమ్మ చెబుతున్నా విన కుండా పెళ్ళి చేసుకున్నావు. ఆరోజు అలా చేయకపోతే ఇప్పుడీ పరిస్థితి వచ్చేదా?''

''జరిగిపోయినదాన్ని తలచుకొని ఏం ప్రయోజన మండీ. అయినా సంధ్య మంచిపనే చేసిందనుకుంటు న్నాను'' అంది వసుమతి.

''నువ్వు కూడా దాన్ని సమర్థిస్తున్నావా?''

''అవునండీ. సంధ్య పాతకాలం అమ్మాయి కాదు. భర్తలోని వ్యసనాలు కూడా క్షమించి పెద్ద బిరుదులేమీ పొందాలనుకోవడంలేదు ఇప్పటి అమ్మాయిలు. మనిషి మనిషి కాకపోవచ్చుకానీ మనిషి స్థాయినుండి దిగజార కూడదు గదా. సర్దుకుపోయే గుణం భార్యాభర్తలిద్దరికీ వుండాలి. ఒకరికోసం ఒకరు కనీసం కొన్నింటిని అయినా వదలిపెట్టగలిగే స్థితిలో వుండాలి.

ఎవరిష్టప్రకారం వాళ్లు ప్రవర్తిస్తూ వుంటే ఇక ఆ దాంప త్యానికి అర్థమేమిటండీ? ముందు కార్తీక్‌ను దేనికోసం ఏది వదలిపెట్టాలో నిర్ణయించుకోనివ్వండి. అప్పటి వరకూ అమ్మాయి ఇక్కడే వుంటుంది'' అన్నది వసుమతి.

విప్పారిన నేత్రాలతో తల్లివంక చూస్తూ నిలబడింది సంధ్య. వ్యసనరహితుడైన భాగస్వామిని కోరుకునే నవ తరం ప్రతినిధిలా. మానవ సంబంధం ఎప్పుడూ విచ్ఛి న్నం కాకూడదు. ■

---

29

తను ఎంతో ప్రేమతో అతని పేరు జరీదారంతో కుట్టి బోలారాంకు కానుకగా ఇచ్చిన రుమాలు.

గీతాబాయికి కళ్ళు తిరిగినట్లైంది.'ఆ నాట్యకత్తె ముఖం అంత పరిచితంగా కనబడడానికి కారణం ఇదా? ఆడపిల్ల వేషంలో నృత్యం చేయడమే బోలారాం ఇక్కడ చేసే ఉద్యోగమన్నమాట! అందుకేనా తనకోసం వేచి చూడవద్దనీ, లోపలెక్కడో పనిలో వుంటాననీ చెప్పాడు! ఈ రుమాలు దొరకకపోతే ఆ అమ్మాయి ఎవరని ఎంత ఆలోచించినా తెలిసేదా తనకు? ఎవరికీ చెప్పని ఈ రహస్యం బయటపడినా ఫరవాలేదనే తెగింపుతో తన సరదా తీర్చడానికి ఇక్కడకు పిలిపించాడన్నమాట?' అనుకుంది.

ఆ నాట్యకత్తె విశాలమైన కళ్ళు, కోటేరులాంటి ముక్కు గీతాబాయి కళ్ళముందు మళ్ళీ మళ్ళీ కనబడు తున్నాయి. నిలబడలేనట్టు పక్కన వున్న రాతిమీద కూర్చుండిపోయింది కళ్ళుమూసుకుని.

''ఏమైంది గీతా? కళ్ళు తిరుగుతున్నాయా? మావాడు ఇక్కడ ఏం ఉద్యోగం చేస్తున్నాడో ఏమో... ఎవ్వరికీ చెప్పడు కదా! ఉద్యోగం దొరికి పెళ్ళాన్ని పోషించగల స్థోమత వస్తేగానీ పెళ్ళివద్దు అని మొండికేసి కూర్చున్నాడు. నిన్ను చూసి వచ్చాక ఈ ఉద్యోగం దొరికిందని చేరిపోయాడు. వాడెక్కడున్నాడో... ఏమో... మనం ఎదురు చూడడం అనవసరం. పద వెడదాం'' అంటూ గీతాబాయిని లేవదీసింది మణిబాయి.

ఇంటికి రాగానే రుమాలును మడిచి బోలారాం బట్టల పెట్టెలో మడతల మధ్యన పెట్టేసింది గీతాబాయి. రాత్రి పన్నెండు గంటలకు ఇల్లు చేరిన బోలారాం లోపలికి రాగానే హడావుడిగా తన వస్తువులువుంచే గూట్లో, బట్టల పెట్టెలో వెదికాడు. మడతల నడుమ భద్రంగా వున్న రుమాలును చూసి నిశ్చింతగా నిట్టూర్చాడు. ఇదంతా చాటుగా గమనిస్తూనే వుంది గీతాబాయి.తరువాత ఏమీ ఎరగనట్టు నెమ్మదిగా గదిలోకి వచ్చింది. ''జయపూరు పక్కన వున్న మీ పల్లెటూరు చూశావా? ఎలావుంది?'' భార్యను దగ్గరకు తీసుకుని అడిగాడు.

''నాకెంత సంతోషంగా వుందో ఎలా చెప్పను? మళ్ళీ పదేళ్ళ పిల్లనై పోయి నట్టనిపించింది. ఇంతవరకు ఇంట్లో వాళ్ళ నెవ్వరినీ అక్కడకు తీసుకెళ్ళలేదట కదా! నాకోసం మీరు ఏమైనా చేస్తారనిపించింది భర్తమెడచుట్టూ పూలహారంలా చేతులు చుట్టి అతని గుండెమీద తలవాల్చి అన్నది గీతాబాయి.

''నువ్వు నా లాడ్లీ కదా! నీకోసం ఏమైనా చేస్తాను'' అన్నాడు బోలారాం ఆమె శిరసుమీద ముద్దుపెట్టి.

''భార్య మనసెరిగి ముచ్చట, మురిపెం తీర్చే మగడే నిజమైన మగవాడు. నువ్వు నా కలల రాజకుమారుడివి. నా రాముడివి'' అన్నదామె సమ్మోహనకరమైన గొంతుతో.బోలారాం ఛాతీ రెండంగుళాల వెడల్పు పెరి గింది. భార్యను గుండెకు హత్తుకుని ''నువ్వు ఈ 'రాం దులారీ'వి కదా మరి'' అన్నాడు ప్రేమగా. ■